క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ కార్యకర్తకు బూచేపల్లి పరామర్శ



మురళిని పరామర్శిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: పట్టణానికి చెందిన భవనం మురళీ అనే వైఎస్సార్ సీపీ కార్యకర్త పొలంలో పాముకాటుకు గురై దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ గురువారం ఆసుపత్రికి వెళ్ళి మురళిని పరామర్శించారు. ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మురళీకి మంచి వైద్యం అందించాలని ఆదేశించారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ఎం బాషా తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే కేపీని పరామర్శించిన ఎంపీ మాగుంట



మాజీ ఎమ్మెల్యే కేపీని పరామర్శిస్తున్న ఎంపీ మాగుంట

మార్కాపురం: వైఎస్సార్ సీపీ నేత, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డిని గురువారం మార్కాపురంలోని ఆయన నివాసంకు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి వచ్చి పరామర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. మాజీ జెడ్పీటీసీ రంగారెడ్డి, లయోల చెంచిరెడ్డి, గాయం నాగేందర్‌రెడ్డి, ఎస్.రామసుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మీరావలి తదితరులున్నారు.

ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు జాగ్రత్త

గిద్దలూరు రూరల్: మండలంలో నివాసం ఉంటున్న వారు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే ఆ ఇంటి యజమానులు వారి పరిధిలోని సచివాలయాలల్లోని మహిళా పోలీసులకు లేదా స్టేషన్‌లో సమాచారం అందజేయాలని స్థానిక ఎస్సై బ్రహ్మనాయుడు గురువారం తెలిపారు. దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు ముందుజాగ్రత్త చర్యలు తప్పవన్నారు.

అనారోగ్యంతో వలంటీర్ మృతి

కొమరోలు: అనారోగ్యంతో వలంటీర్ మృతి చెందాడు. ఈసంఘటన మండలంలోని మొట్టుపల్లెలో గురువారం చోటుచేసుకుంది. మొట్టుపల్లె గ్రామానికి చెందిన పందరబోయిన రాజేంద్రప్రసాద్ (28) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందాడు. తాటిచెర్ల ఎంపీటీసీ కామూరి శ్రీనివాసులరెడ్డి, ఎంపీడీఓ నరసయ్య, ఏఓ శ్రీనివాసకుమార్, ఈఓఆర్డీ రాధాక్రిష్ణమూర్తి మొట్టుపల్లె గ్రామానికి వెళ్ళి రాజేంద్రప్రసాద్ మృతదేహానికి నివాళులర్పించారు.

నేడు పింఛన్లు పంపిణీ చేయనున్న మంత్రి

త్రిపురాంతకం: మండల కేంద్రం త్రిపురాంతకం సమీపంలో బాలత్రిపురసుందరీదేవి ఆలయం వద్ద శుక్రవారం నిర్వహించే వైఎస్సార్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని ఎంపీడీఓ మరియదాస్ గురువారం తెలిపారు. మొదట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించాల్సిన పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని వర్షం కారణంగా బాలత్రిపుర సుందరిదేవి ఆలయం దగ్గరకు మార్పు చేశామన్నారు. కార్యక్రమానికి ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

కంభం: గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడంలో ప్రాధాన్యత లభిస్తుందని ఇంటర్మీడియెట్ బోర్డు పర్యవేక్షణ అధికారి, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సైమన్ విక్టర్ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా పోటీల్లో కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటి రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలిచారు. గురువారం కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి జట్టు సభ్యులు బి. పవన్, బోగెం రమణయ్య, కుమార్‌ను అభినందించారు. బి. పవన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ మురళి తెలిపారు. లెక్చరర్లు షెక్షావలి, కృష్ణయ్య, సంధ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు చిన్నారులు

మార్కాపురం టౌన్: తప్పిపోయిన పిల్లలను గంట వ్యవధిలో కనుగొని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులను పలువురు అభినందించారు. గురువారం దోర్నాల సెంటర్‌లో అనూష, రెహానాతో పాటు మరో రెండేళ్ల బాలుడు తప్పిపోయి అటుఇటూ తిరుగుతున్నారు. స్థానికులు గుర్తించి పట్టణ ఎస్సై శశికుమార్‌కు అప్పగించారు. పిల్లల ఫొటోలను గ్రూపులో షేర్ చేశారు. దీంతో తండ్రి మీరావలి పోలీస్ స్టేషన్‌కు వచ్చి పిల్లలను గుర్తించారు.

జన సంక్షేమమే జగనన్న లక్ష్యం



రాచర్లలో నూతన పెన్షన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

రాచర్ల: జన సంక్షేమమే జగనన్న లక్ష్యమని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. రాచర్ల బీసీ భవనంలో ఎంపీపీ షేక్ ఖాశింబీ అధ్వర్యంలో వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలను నిర్వహించారు. అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే నవరత్నాల భాగంగా అనేక పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. రాచర్ల మండలంలో నూతనంగా 108 పెన్షన్‌లను అందించారు. ఎంపీడీవో కె.కవితా చౌదరి, తహసీల్దార్ దిలీప్‌కుమార్, వైఎస్ ఎంపీపీ చిట్టెం ఎలిశమ్మ, సర్పంచులు షేక్.పల్నాటి లతీఫ్, తలపాటి దేవదానం, రమేష్, నారాయణ, సగినాల రాయలమ్మ, లక్ష్మీదేవి, ఎంపీటీసీలు నందం రవి, సుబ్బారాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు మురళి, పగడాల శ్రీరంగం, బెల్లం నాగిరెడ్డి, సూర పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

రాచర్ల: ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని చోళ్లవీడు, సోమిదేవిపల్లె, అక్కపల్లె, సంగపేట, ఆరవీటికోట సచివాలయాల పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంపై మండల అధికారులతో సమీక్ష సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమిదేవిపల్లె వీఆర్వో ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పదే పదే పిలిచిన సమావేశంలో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ షేక్.ఖాశింబి, ఎంపీడీవో కే.కవితా చౌదరి, తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చిన్న అబ్బాయి, గృహ నిర్మాణశాఖ ఏఈ విజయలక్ష్మి, సర్పంచులు సగినాల రాయలమ్మ, పల్నాటి లతీఫ్, తలపాటి దేవదానం, నారామణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

అర్ధవీడు (కంభం): ఇచ్చిన మాటప్రకారం ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని సీఎం జగన్ మోహన్‌రెడ్డి అమలు పరుస్తున్నారని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు అన్నారు. గురువారం అర్ధవీడులో నిర్వహించిన పింఛన్ల వారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ చెన్నువిజయ, ఎంపీడీఓ వీరభద్రాచారి, మాజీ ఎంపీపీ రవికుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి



ఎంపీ మాగుంటకు స్వాగతం పలుకుతున్న నాయకులు

తర్లుపాడు: తర్లుపాడు అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని ఎంపీపీ భూలక్ష్మీ రామసుబ్బారెడ్డి నేతృత్వంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కోరారు. గురువారం పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తల్లి థెరీసమ్మ సంతాపసభలో పాల్గొనేందుకు మార్కాపురం వస్తున్న క్రమంలో కలుజువ్వలపాడు గ్రామ పార్టీ కార్యలయంలో వారితో కొద్దిసేపు ముచ్చటించారు. మండలంలోని శ్మశానాలకు బోర్‌లు, ప్రహరీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కోరారు. తర్లుపాడులో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు నిలిచేందుకు గాను చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కోరారు. ఆర్వో ప్లాంట్ నిర్మాణానికి సహాయం చేయాలని కేతగుడిపి సర్పంచ్ పెద్దమస్తాన్ కోరారు. పొదిలి హైవే రోడ్డు నుంచి రాగసముద్రం మీదుగా పోతలపాడు వరకు రోడ్డు నిర్మాణంకు చర్యలు తీసుకోవాలని పోతలపాడు సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ఎంపీకి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కేపీతో చర్చించి అన్ని విధాల సహాయం చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. పార్టీ పనితీరుపై మండల పార్టీ అధ్యక్షులు మురారిని అడిగి తెలుసుకున్నారు. ముందుగా నాయకులు ఎంపీకి పూలమాలలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. వైస్ ఎంపీపీలు పుణ్యవతమ్మ, కందుల సుజాత, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, పి.ఆంజనేయులు, పెద్దబాలసుబ్బమ్మ, రామిరెడ్డి, పి.వరాలు, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, వైస్ సర్పంచ్‌లు సత్యనారాయణరెడ్డి, శాంతారావు, నాయకులు మందా కొండారెడ్డి, శివారెడ్డి, రామాంజనేయరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అక్కాలు, శేషయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు పింఛన్ల పంపిణీ

కొనకనమిట్ల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 10 గంటలకు నూతనంగా మంజూరైన పలు రకాల పింఛన్లను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. 230 మందికి మంజూరు అయినట్లు చెప్పారు.

గడప గడపకు మన ప్రభుత్వం నేడు

కొనకనమిట్ల: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మండలంలోని వద్దిమడుగు పంచాయతీలో నిర్వహిస్తారని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, పార్టీ నాకులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని వివరించారు.



వరాల అన్న సీఎం జగనన్న



పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతి ఇంటికి అడగకుండానే వరాల రూపంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. గురువారం వద్దిమడుగులో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ పిన్నిక పిచ్చయ్య యాదవ్, ఎంపీటీసీ చెక్కర వెలుగొండయ్య, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలును వివరిస్తూ ప్రజల నుంచి స్పందన రాబట్టారు. సర్పంచ్ పిచ్చయ్య, ఉప సర్పంచ్ యూతామ్, భూదాల రవికుమార్, కిషోర్‌కుమార్, వెంకటేశ్వరరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు మహిళలు పూలతో స్వాగం పలికారు. మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గొంగటి జెనీఫా, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, తాతిరెడ్డి చినవెంకటరెడ్డి, చిరుగూరి కోటేశ్వరరావు, బూదాల థామస్, ఏసేబు, రాచమళ్ల వెంకటరామిరెడ్డి, సర్పంచ్‌లు గొలమారి భవాని తిరుపతిరెడ్డి, పాలూరి లక్ష్మిసాంబ వెంకటేశ్వర్లు, ప్రకాస్‌రెడ్డి, బోయిన వెంకటేశ్వర్లుయాదవ్, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏపీఎం గోపాలకష్ణారెడ్డి, ఏఓ ప్రసన్న రంగలక్ష్మి, స్థానిక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌ను పరామర్శించిన శిద్దా



మంత్రి సురేష్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

మార్కాపురం: మాతృమూర్తి థెరీసమ్మను కోల్పోయిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టరు ఆది మూలపు సురేష్‌ను గురువారం సాయంతం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పరామర్శించారు. విద్యాసంస్థల అభివృద్ధికి ఆమె చేసిన కృషిని రాఘవరావు కొనియాడారు.

రాక్‌వెల్ స్కూల్‌కు జాతీయ అవార్డు

మార్కాపురం టౌన్: స్థానిక రాక్‌వెల్ స్కూల్‌కు జాతీయ స్థాయిలో బ్రైన్ ఫీల్డ్ స్కూల్ ఎక్సలెన్సీ అవార్డు వచ్చినట్లు డైరెక్టర్ వెన్నా నాగార్జునరెడ్డి గురువారం తెలిపారు. ఈ సంస్థ వారు దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించి అత్యుత్తమ, నాణ్యమైన బోధన నిర్వహిస్తున్న 500 పాఠశాలలను ఎంపిక చేయగా అందులో ఏపీ నుంచి తమ పాఠశాల కూడా ఎంపికైందని నాగార్జునరెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధుల నుంచి అవార్డును అందుకున్నట్లు తెలిపారు.

రసాయన ఎరువులతో నష్టం

మార్కాపురం: రైతులు రసాయనిక ఎరువుల వాడకంను తగ్గిస్తూ సేంద్రియపు ఎరువుల వాడకం ప్రోత్సహించేలా వ్యవసాయశాఖ సిబ్బంది పనిచేయాలని ఏడీఏ రమాదేవి సూచించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర సమీకృత సాగునీరు, వ్యవసాయ పరివర్తన పథకంలో భాగంగా సార్ప్, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో డివిజన్‌లోని ఆర్‌బీకే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

పశువుల వ్యాధులతో జాగ్రత్త

పుల్లలచెరువు: పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులపై పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని యర్రగొండపాలెం పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ రమేష్ అన్నారు. మండలంలోని కొమరోలు గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు.

10 మంది మట్కా జూదరుల అరెస్ట్

పొదిలి: స్థానిక పీర్ల చావిడి వద్ద పది మంది వ్యక్తులు డబుల్ డిజిట్ నెంబర్ (మట్కా) జూదం ఆడుతుండగా దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్సై మల్లికార్జున గురువారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.5550 నగదు, డబుల్ డిజిట్ నంబర్లు కలిగిన 5 స్లిప్పులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

108 అంబులెన్స్ ఉద్యోగుల వినతి



ఎమ్మెల్యే కేపీకి వినతిపత్రం అందజేస్తున్న 108 సిబ్బంది

మార్కాపురం టౌన్: 108 అంబులెన్స్‌లో పనిచేస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని సంఘ నాయకులు గురువారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి వినతిపత్రం అందించారు. యూనియన్‌అధ్యక్ష, కార్యదర్శులు జి.రామయ్య, వెన్నా గాలిరెడ్డి మాట్లాడుతూ సర్వీసులో పనిచేస్తున్న ఈఎంటీ, పైలెట్‌లను కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్‌లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈఎంటీలకు రూ. 30 వేలు, పైలెట్‌లకు రూ. 28 వేలు ఇవ్వాలని కోరారు. చిన్న కారణాలతో తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చాంద్‌బాషా, మల్లయ్య, ఖాదర్‌బాషా, శ్రీనివాసులు, బాల ఆంజనేయులు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హవల్దార్ కుటుంబానికి శ్రద్ధాంజలి పత్ర్ పంపిణీ



ఆర్మీ జనరల్ పంపిన శ్రద్ధాంజలి పత్రను అందజేస్తున్న సుబేదార్ రంగస్వామి, తహసీల్దార్ శాంతి

బేస్తవారిపేట: హవల్దార్ కుటుంబానికి ఆర్మీ జనరల్ నుంచి వచ్చిన శ్రద్ధాంజలి పత్ర్‌ను బేస్తవారిపేట మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో గురువారం అందజేశారు. జేబీకే పురానికి చెందిన ఉలువ బాల వెంకటేశ్వర్లు 2022 ఫిబ్రవరిలో ఆర్మీలో హవల్దార్‌గా పనిచేస్తూ మృతి చెందారు. ఆర్మీలో 23 ఏళ్లుగా పనిచేసి, దేశానికి అందించిన సేవలకు గుర్తుగా ఆర్మీ జనరల్ మనోజ్‌పాండే నుంచి శ్రద్ధాంజలి పత్ర్‌ను ఆర్మీ హెడ్ క్వార్టర్స్ నుంచి శ్రద్ధాంజలి పత్ర్‌ను బాలవెంకటేశ్వర్లు భార్య రామలక్ష్మీకి సుబేదార్ రంగస్వామి, తహసీల్దార్ కె. శాంతి అందజేశారు. దేశసేవలో ప్రాణాలర్పించిన ఉలువ బాల వెంకటేశ్వర్లుకు మాజీ సైనికులు జోహార్లు పలికారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి, మాజీ సైనికుల జిల్లా సెక్రటరీ పి. వెంకటరాజు, జైజవాన్ సేవా ఫౌండేషన్ కోశాధికారి పూనూరు గురువారెడ్డి, నాయకులు కె. వెంకటరెడ్డి, నెమిలెయ్య, జనార్దనరావు, నందిరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హైదరాబాద్ వెళ్లి పింఛను అందజేత

దొనకొండ: మండలంలోని తెల్లబాడు గ్రామానికి చెందిన వేముల నాగేంద్రం అనే మహిళ అనారోగ్యానికి గురై సికింద్రాబాద్ దగ్గర మియాపూర్‌లో వైద్యం పొందుతోంది. ఇంటికి రాలేని పరిస్థితిలో ఉండటంతో, గ్రామ వలంటీర్ రేపూడి చంద్రశేఖర్ సికింద్రాబాద్ వెళ్ళి నాగేంద్రానికి వైఎస్సార్ పింఛను అందజేశారు. ఆమె ప్రభుత్వానికి, వలంటీర్‌కు కృతజ్ఞతలుతెలిపింది.

గిద్దలూరు రూరల్: మండలంలోని కె.ఎస్.పల్లెకు చెందిన ముడియం లక్ష్మమ్మ, గంగసాని రవణమ్మ అనే ఇద్దరు వృద్ధులు అనారోగ్యం కారణంగా పక్క రాష్ట్రం తెలంగాణలోని హైదరాబాద్‌లో మెరుగైన వైద్యం కోసం వెళ్లారు. వారు గ్రామంలో లేరని తెలుసుకున్న వలంటీరు నవీన్ వెళ్లి పింఛన్ అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేసింది.

ఎస్సీ, ఎస్టీ అధికారుల సంఘ ఉపాధ్యక్షునిగా రమేష్

మార్కాపురం టౌన్: ఎస్సీ, ఎస్టీ జిల్లా గజిటెడ్ అసోసియేషన్ అధికారుల సంఘ అధ్యక్షునిగా మార్కాపురం ఉద్యాన అధికారి దాసు రమేష్‌ను ఎంపిక చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ గతంలో తాను నెల్లూరు జిల్లాలో కూడా యూనియన్ నేతగా సేవలందించానని చెప్పారు. అదే స్ఫూర్తితో పని చేస్తానని తెలిపారు.

ఆటల పోటీలను ప్రారంభించిన సబ్ కలెక్టర్ మాధవన్



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మాధవన్

తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు జవహర్ నవోదయ విద్యాలయ 2లో వార్షిక ఆటల పోటీలను మార్కాపురం సబ్ కలెక్టర్ సేధూ మాధవన్ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆటలు విద్యార్థుల వికాసంకు తోడ్పడతాయన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు తప్పని సరిగా ఆటలు ఆడాలని సూచించారు. సీహెచ్ ప్రసాదరావు, రాజంపల్లి కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ డాక్టర్ జితేంద్ర సింగ్ మీనా, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, పీఈటీ ప్రభుదాస్ పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుతో లాభం

తాళ్లూరు: సాగుకు అనువైన చిరుధాన్యాలు సాగు చేసుకోవాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు కోరారు. దారం వారి పాలెంలో గురువారం వైఎస్సార్ ఆర్‌బీకేలో రైతులతో సమావేశం నిర్వహించారు. మన్నేపల్లి సర్పంచి మంచాల వెంకటేశ్వర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ భవన నిర్మాణం పరిశీలన

త్రిపురాంతకం: మండలంలో సోమేపల్లి గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో నూతనంగా చేపట్టిన సచివాలయ భవనం నిర్మాణాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ సేథు మాధవన్, డీఈఓ విజయభాస్కర్ గురువారం పరిశీలించారు. తహసీల్దార్ వీ కిరణ్, ఎంపీడీఓ మరియదాస్, ఎంఈఓ తులసిమల్లికార్జున్ నాయక్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

పుల్లలచెరువు: మండలంలోని యండ్రపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు రామచంద్రారెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం యండ్రపల్లిలో మృతి చెందారు. పుల్లలచెరువు, యర్రగొండపాలెం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు రెంటపల్లి సుబ్బారెడ్డి, ఓబుల్‌రెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యుడు కోటిరెడ్డి గ్రామానికి వెళ్లి రామచంద్రారెడ్డి నివాళులర్పించారు.

ఘర్షణలో నలుగురికి గాయాలు

దొనకొండ: భార్య భర్తల మధ్య కొంత కాలంగా కుటుంబ కలహాల కారణంగా జరిగిన ఘర్షణలో నలుగురు వ్యక్తులకు గాయాలైన సంఘటన ఆరవల్లిపాడులో గురువారం జరిగింది. ఎస్ఐ సైదుబాబు తెలిపిన సమాచారం మేరకు.. భార్యభర్తలైన ప్రసన్న గురవయ్యల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈక్రమంలో నలుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ కార్యకర్తకు బూచేపల్లి పరామర్శ



మురళిని పరామర్శిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: పట్టణానికి చెందిన భవనం మురళీ అనే వైఎస్సార్ సీపీ కార్యకర్త పొలంలో పాముకాటుకు గురై దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ గురువారం ఆసుపత్రికి వెళ్ళి మురళిని పరామర్శించారు. ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మురళీకి మంచి వైద్యం అందించాలని ఆదేశించారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ఎం బాషా తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే కేపీని పరామర్శించిన ఎంపీ మాగుంట



మాజీ ఎమ్మెల్యే కేపీని పరామర్శిస్తున్న ఎంపీ మాగుంట

మార్కాపురం: వైఎస్సార్ సీపీ నేత, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డిని గురువారం మార్కాపురంలోని ఆయన నివాసంకు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి వచ్చి పరామర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. మాజీ జెడ్పీటీసీ రంగారెడ్డి, లయోల చెంచిరెడ్డి, గాయం నాగేందర్‌రెడ్డి, ఎస్.రామసుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మీరావలి తదితరులున్నారు.

ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు జాగ్రత్త

గిద్దలూరు రూరల్: మండలంలో నివాసం ఉంటున్న వారు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే ఆ ఇంటి యజమానులు వారి పరిధిలోని సచివాలయాలల్లోని మహిళా పోలీసులకు లేదా స్టేషన్‌లో సమాచారం అందజేయాలని స్థానిక ఎస్సై బ్రహ్మనాయుడు గురువారం తెలిపారు. దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు ముందుజాగ్రత్త చర్యలు తప్పవన్నారు.

అనారోగ్యంతో వలంటీర్ మృతి

కొమరోలు: అనారోగ్యంతో వలంటీర్ మృతి చెందాడు. ఈసంఘటన మండలంలోని మొట్టుపల్లెలో గురువారం చోటుచేసుకుంది. మొట్టుపల్లె గ్రామానికి చెందిన పందరబోయిన రాజేంద్రప్రసాద్ (28) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందాడు. తాటిచెర్ల ఎంపీటీసీ కామూరి శ్రీనివాసులరెడ్డి, ఎంపీడీఓ నరసయ్య, ఏఓ శ్రీనివాసకుమార్, ఈఓఆర్‌డీ రాధాక్రిష్ణమూర్తి మొట్టుపల్లె గ్రామానికి వెళ్ళి రాజేంద్రప్రసాద్ మృతదేహానికి నివాళులర్పించారు.

నేడు పింఛన్లు పంపిణీ చేయనున్న మంత్రి

త్రిపురాంతకం: మండల కేంద్రం త్రిపురాంతకం సమీపంలో బాలత్రిపురసుందరీదేవి ఆలయం వద్ద శుక్రవారం నిర్వహించే వైఎస్సార్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని ఎంపీడీఓ మరియదాస్ గురువారం తెలిపారు. మొదట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించాల్సిన పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని వర్షం కారణంగా బాలత్రిపుర సుందరిదేవి ఆలయం దగ్గరకు మార్పు చేశామన్నారు. కార్యక్రమానికి ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

కంభం: గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడంలో ప్రాధాన్యత లభిస్తుందని ఇంటర్మీడియెట్ బోర్డు పర్యవేక్షణ అధికారి, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సైమన్ విక్టర్ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా పోటీల్లో కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటి రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలిచారు. గురువారం కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి జట్టు సభ్యులు బి. పవన్, బోగెం రమణయ్య, కుమార్‌ను అభినందించారు. బి. పవన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ మురళి తెలిపారు. లెక్చరర్లు షెక్షావలి, కృష్ణయ్య, సంధ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు చిన్నారులు

మార్కాపురం టౌన్: తప్పిపోయిన పిల్లలను గంట వ్యవధిలో కనుగొని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులను పలువురు అభినందించారు. గురువారం దోర్నాల సెంటర్‌లో అనూష, రెహానాతో పాటు మరో రెండేళ్ల బాలుడు తప్పిపోయి అటుఇటూ తిరుగుతున్నారు. స్థానికులు గుర్తించి పట్టణ ఎస్సై శశికుమార్‌కు అప్పగించారు. పిల్లల ఫొటోలను గ్రూపులో షేర్ చేశారు. దీంతో తండ్రి మీరావలి పోలీస్ స్టేషన్‌కు వచ్చి పిల్లలను గుర్తించారు.

జన సంక్షేమమే జగనన్న లక్ష్యం



రాచర్లలో నూతన పెన్షన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

రాచర్ల: జన సంక్షేమమే జగనన్న లక్ష్యమని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. రాచర్ల బీసీ భవనంలో ఎంపీపీ షేక్ ఖాశింబీ అధ్వర్యంలో వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలను నిర్వహించారు. అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే నవరత్నాల భాగంగా అనేక పథకాలను ప్రవేశ పెట్టారని చెప్పారు. రాచర్ల మండలంలో నూతనంగా 108 పెన్షన్‌లను అందించారు. ఎంపీడీవో కె.కవితా చౌదరి, తహసీల్దార్ దిలీప్‌కుమార్, వైఎస్ ఎంపీపీ చిట్టెం ఎలిశమ్మ, సర్పంచులు షేక్.పల్నాటి లతీఫ్, తలపాటి దేవదానం, రమేష్, నారాయణ, సగినాల రాయలమ్మ, లక్ష్మీదేవి, ఎంపీటీసీలు నందం రవి, సుబ్బారాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు మురళి, పగడాల శ్రీరంగం, బెల్లం నాగిరెడ్డి, సూర పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

రాచర్ల: ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని చోళ్లవీడు, సోమిదేవిపల్లె, అక్కపల్లె, సంగపేట, ఆరవీటికోట సచివాలయాల పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంపై మండల అధికారులతో సమీక్ష సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమిదేవిపల్లె వీఆర్వో ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పదే పదే పిలిచిన సమావేశంలో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ షేక్.ఖాశింబి, ఎంపీడీవో కే.కవితా చౌదరి, తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చిన్న అబ్బాయి, గృహ నిర్మాణశాఖ ఏఈ విజయలక్ష్మి, సర్పంచులు సగినాల రాయలమ్మ, పల్నాటి లతీఫ్, తలపాటి దేవదానం, నారామణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

అర్థవీడు (కంభం): ఇచ్చిన మాటప్రకారం ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని సీఎం జగన్ మోహన్‌రెడ్డి అమలు పరుస్తున్నారని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు అన్నారు. గురువారం అర్ధవీడులో నిర్వహించిన పింఛన్ల వారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ చెన్నువిజయ, ఎంపీడీఓ వీరభద్రాచారి, మాజీ ఎంపీపీ రవికుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి



ఎంపీ మాగుంటకు స్వాగతం పలుకుతున్న నాయకులు

తర్లుపాడు: తర్లుపాడు అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి నేతృత్వంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కోరారు. గురువారం పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తల్లి థెరీసమ్మ సంతాపసభలో పాల్గొనేందుకు మార్కాపురం వస్తున్న క్రమంలో కలుజువ్వలపాడు గ్రామ పార్టీ కార్యలయంలో వారితో కొద్దిసేపు ముచ్చటించారు. మండలంలోని శ్మశానాలకు బోర్‌లు, ప్రహరీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కోరారు. తర్లుపాడులో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు నిలిచేందుకు గాను చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కోరారు. ఆర్వో ప్లాంట్ నిర్మాణానికి సహాయం చేయాలని కేతగుడిపి సర్పంచ్ పెద్దమస్తాన్ కోరారు. పొదిలి హైవే రోడ్డు నుంచి రాగసముద్రం మీదుగా పోతలపాడు వరకు రోడ్డు నిర్మాణంకు చర్యలు తీసుకోవాలని పోతలపాడు సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ఎంపీకి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కేపీతో చర్చించి అన్ని విధాల సహాయం చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. పార్టీ పనితీరుపై మండల పార్టీ అధ్యక్షులు మురారిని అడిగి తెలుసుకున్నారు. ముందుగా నాయకులు ఎంపీకి పూలమాలలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. వైస్ ఎంపీపీలు పుణ్యవతమ్మ, కందుల సుజాత, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, పి.ఆంజనేయులు, పెద్దబాలసుబ్బమ్మ, రామిరెడ్డి, పి.వరాలు, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, వైస్ సర్పంచ్‌లు సత్యనారాయణరెడ్డి, శాంతారావు, నాయకులు మందా కొండారెడ్డి, శివారెడ్డి, రామాంజనేయరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అక్కాలు, శేషయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు పింఛన్ల పంపిణీ

కొనకనమిట్ల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 10 గంటలకు నూతనంగా మంజూరైన పలు రకాల పింఛన్లను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. 230 మందికి మంజూరు అయినట్లు చెప్పారు.

గడప గడపకు మన ప్రభుత్వం నేడు

కొనకనమిట్ల: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మండలంలోని వద్దిమడుగు పంచాయతీలో నిర్వహిస్తారని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మోర బోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, పార్టీ నాకులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని వివరించారు.

వరాల అన్న సీఎం జగనన్న



పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతి ఇంటికి అడగకుండానే వరాల రూపంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. గురువారం వద్దిమడుగులో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ పిన్నిక పిచ్చయ్య యాదవ్, ఎంపీటీసీ చెక్కర వెలుగొండయ్య, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలును వివరిస్తూ ప్రజల నుంచి స్పందన రాబట్టారు. సర్పంచ్ పిచ్చయ్య, ఉప సర్పంచ్ యూతామ్, భూదాల రవికుమార్, కిషోర్‌కుమార్, వెంకటేశ్వరరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు మహిళలు పూలతో స్వాగం పలికారు. మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గొంగటి జెనీఫా, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, తాతిరెడ్డి చినవెంకటరెడ్డి, చిరుగూరి కోటేశ్వరరావు, బూదాల థామస్, ఏసేబు, రాచమళ్ల వెంకటరామిరెడ్డి, సర్పంచ్‌లు గొలమారి భవాని తిరుపతిరెడ్డి, పాలూరి లక్ష్మిసాంబ వెంకటేశ్వర్లు, ప్రకాస్‌రెడ్డి, బోయిన వెంకటేశ్వర్లుయాదవ్, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏపీఎం గోపాలకష్ణారెడ్డి, ఏఓ ప్రసన్న రంగలక్ష్మి, స్థానిక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

108 అంబులెన్స్ ఉద్యోగుల వినతి



ఎమ్మెల్యే కేపీకి వినతిపత్రం అందజేస్తున్న 108 సిబ్బంది

మార్కాపురం టౌన్: 108 అంబులెన్స్‌లో పనిచేస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని సంఘ నాయకులు గురువారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి వినతిపత్రం అందించారు. యూనియన్‌అధ్యక్ష, కార్యదర్శులు జి.రామయ్య, వెన్నా గాలిరెడ్డి మాట్లాడుతూ సర్వీసులో పనిచేస్తున్న ఈఎంటీ, పైలెట్‌లను కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్‌లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈఎంటీలకు రూ. 30 వేలు, పైలెట్‌లకు రూ. 28 వేలు ఇవ్వాలని కోరారు. చిన్న కారణాలతో తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చాంద్‌బాషా, మల్లయ్య, ఖాదర్‌బాషా, శ్రీనివాసులు, బాల ఆంజనేయులు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హవల్దార్ కుటుంబానికి శ్రద్ధాంజలి పత్ర్ పంపిణీ



ఆర్మీ జనరల్ పంపిన శ్రద్ధాంజలి పత్రను అందజేస్తున్న సుబేదార్ రంగస్వామి, తహసీల్దార్ శాంతి

బేస్తవారిపేట: హవల్దార్ కుటుంబానికి ఆర్మీ జనరల్ నుంచి వచ్చిన శ్రద్ధాంజలి పత్రను బేస్తవారిపేట మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో గురువారం అందజేశారు. జేబీకే పురానికి చెందిన ఉలువ బాల వెంకటేశ్వర్లు 2022 ఫిబ్రవరిలో ఆర్మీలో హవల్దార్‌గా పనిచేస్తూ మృతి చెందారు. ఆర్మీలో 23 ఏళ్లుగా పనిచేసి, దేశానికి అందించిన సేవలకు గుర్తుగా ఆర్మీ జనరల్ మనోజ్‌పాండే నుంచి శ్రద్ధాంజలి పత్రను ఆర్మీ హెడ్ క్వార్టర్స్ నుంచి శ్రద్ధాంజలి పత్రను బాలవెంకటేశ్వర్లు భార్య రామలక్ష్మికి సుబేదార్ రంగస్వామి, తహసీల్దార్ కె. శాంతి అందజేశారు. దేశసేవలో ప్రాణాలర్పించిన ఉలువ బాల వెంకటేశ్వర్లుకు మాజీ సైనికులు జోహార్లు పలికారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి, మాజీ సైనికుల జిల్లా సెక్రటరీ పి. వెంకటరాజు, జై జవాన్ సేవా ఫౌండేషన్ కోశాధికారి పూనూరు గురువారెడ్డి, నాయకులు కె. వెంకటరెడ్డి, నెమిలెయ్య, జనార్దనరావు, నందిరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హైదరాబాద్ వెళ్లి పింఛను అందజేత

దొనకొండ: మండలంలోని తెల్లబాడు గ్రామానికి చెందిన వేముల నాగేంద్రం అనే మహిళ అనారోగ్యానికి గురై సికింద్రాబాద్ దగ్గర మియాపూర్‌లో వైద్యం పొందుతోంది. ఇంటికి రాలేని పరిస్థితిలో ఉండటంతో, గ్రామ వలంటీర్ రేపూడి చంద్రశేఖర్ సికింద్రాబాద్ వెళ్ళి నాగేంద్రానికి వైఎస్సార్ పింఛను అందజేశారు. ఆమె ప్రభుత్వానికి, వలంటీర్‌కు కృతజ్ఞతలుతెలిపింది.

గిద్దలూరు రూరల్: మండలంలోని కె.ఎస్.పల్లెకు చెందిన ముడియం లక్ష్మమ్మ, గంగసాని రవణమ్మ అనే ఇద్దరు వృద్ధులు అనారోగ్యం కారణంగా పక్క రాష్ట్రం తెలంగాణలోని హైదరాబాద్‌లో మెరుగైన వైద్యం కోసం వెళ్లారు. వారు గ్రామంలో లేరని తెలుసుకున్న వలంటీరు నవీన్ వెళ్లి పింఛన్ అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేసింది.

ఎస్సీ, ఎస్టీ అధికారుల సంఘ ఉపాధ్యక్షునిగా రమేష్

మార్కాపురం టౌన్: ఎస్సీ, ఎస్టీ జిల్లా గజిటెడ్ అసోసియేషన్ అధికారుల సంఘ అధ్యక్షునిగా మార్కాపురం ఉద్యాన అధికారి దాసు రమేష్‌ను ఎంపిక చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ గతంలో తాను నెల్లూరు జిల్లాలో కూడా యూనియన్ నేతగా సేవలందించానని చెప్పారు. అదే స్ఫూర్తితో పని చేస్తానని తెలిపారు.

మంత్రి సురేష్‌ను పరామర్శించిన శిద్దా



మంత్రి సురేష్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

మార్కాపురం: మాతృమూర్తి థెరీసమ్మను కోల్పోయిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టరు ఆది మూలపు సురేష్‌ను గురువారం సాయంతం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పరామర్శించారు. విద్యాసంస్థల అభివృద్ధికి ఆమె చేసిన కృషిని రాఘవరావు కొనియాడారు.

రాక్‌వెల్ స్కూల్‌కు జాతీయ అవార్డు

మార్కాపురం టౌన్: స్థానిక రాక్‌వెల్ స్కూల్‌కు జాతీయ స్థాయిలో బ్రైన్ ఫీల్డ్ స్కూల్ ఎక్సలెన్సీ అవార్డు వచ్చినట్లు డైరెక్టర్ వెన్నా నాగార్జునరెడ్డి గురువారం తెలిపారు. ఈ సంస్థ వారు దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించి అత్యుత్తమ, నాణ్యమైన బోధన నిర్వహిస్తున్న 500 పాఠశాలలను ఎంపిక చేయగా అందులో ఏపీ నుంచి తమ పాఠశాల కూడా ఎంపికైందని నాగార్జునరెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధుల నుంచి అవార్డును అందుకున్నట్లు తెలిపారు.

రసాయన ఎరువులతో నష్టం

మార్కాపురం: రైతులు రసాయనిక ఎరువుల వాడకంను తగ్గిస్తూ సేంద్రియపు ఎరువుల వాడకం ప్రోత్సహించేలా వ్యవసాయశాఖ సిబ్బంది పనిచేయాలని ఏడీఏ రమాదేవి సూచించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర సమీకృత సాగునీరు, వ్యవసాయ పరివర్తన పథకంలో భాగంగా సార్ప్, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో డివిజన్‌లోని ఆర్‌బీకే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.


పశువుల వ్యాధులపై జాగ్రత్త

పుల్లలచెరువు: పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులపై పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని యర్రగొండపాలెం పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ రమేష్ అన్నారు. మండలంలోని కొమరోలు గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు.

10 మంది మట్కా జూదరుల అరెస్ట్

పొదిలి: స్థానిక పీర్ల చావిడి వద్ద పది మంది వ్యక్తులు డబుల్ డిజిట్ నెంబర్ (మట్కా) జూదం ఆడుతుండగా దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్సై మల్లికార్జున గురువారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.5550 నగదు, డబుల్ డిజిట్ నంబర్లు కలిగిన 5 స్లిప్పులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

ఆటల పోటీలను ప్రారంభించిన సబ్ కలెక్టర్ మాధవన్



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మాధవన్

తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు జవహర్ నవోదయ విద్యాలయ 2లో వార్షిక ఆటల పోటీలను మార్కాపురం సబ్ కలెక్టర్ సేధూ మాధవన్ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆటలు విద్యార్థుల వికాసంకు తోడ్పడతాయన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు తప్పని సరిగా ఆటలు ఆడాలని సూచించారు. సీహెచ్ ప్రసాదరావు, రాజంపల్లి కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ డాక్టర్ జితేంద్ర సింగ్ మీనా, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, పీఈటీ ప్రభుదాస్ పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుతో లాభం

తాళ్లూరు: సాగుకు అనువైన చిరుధాన్యాలు సాగు చేసుకోవాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు కోరారు. దారం వారి పాలెంలో గురువారం వైఎస్సార్ ఆర్‌బీకేలో రైతులతో సమావేశం నిర్వహించారు. మన్నేపల్లి సర్పంచి మంచాల వెంకటేశ్వర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ భవన నిర్మాణం పరిశీలన

త్రిపురాంతకం: మండలంలో సోమేపల్లి గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో నూతనంగా చేపట్టిన సచివాలయ భవనం నిర్మాణాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ సేథు మాధవన్, డీఈఓ విజయభాస్కర్ గురువారం పరిశీలించారు. తహసీల్దార్ వీ కిరణ్, ఎంపీడీఓ మరియదాస్, ఎంఈఓ తులసిమల్లికార్జున్ నాయక్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

పుల్లలచెరువు: మండలంలోని యండ్రపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు రామచంద్రారెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం యండ్రపల్లిలో మృతి చెందారు. పుల్లలచెరువు, యర్రగొండపాలెం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు రెంటపల్లి సుబ్బారెడ్డి, ఓబుల్‌రెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యుడు కోటిరెడ్డి గ్రామానికి వెళ్లి రామచంద్రారెడ్డి నివాళులర్పించారు.

ఘర్షణలో నలుగురికి గాయాలు

దొనకొండ: భార్య భర్తల మధ్య కొంత కాలంగా కుటుంబ కలహాల కారణంగా జరిగిన ఘర్షణలో నలుగురు వ్యక్తులకు గాయాలైన సంఘటన ఆరవల్లిపాడులో గురువారం జరిగింది. ఎస్ఐ సైదుబాబు తెలిపిన సమాచారం మేరకు.. భార్యభర్తలైన ప్రసన్న గురవయ్యల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈక్రమంలో నలుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.